www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -331 శనివారం15 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



అమెరికా, భారత్

## ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

**ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు**

**అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు**

**అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది**

**ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ**



వాషింగ్టన్, ఫిబ్రవరి 14(ప్రజావినికిడి,: అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

మిగతాది 2లో...



## సమగ్ర తెలంగాణ ఉద్యమం చరిత్ర రావాలి

**ఎందరో ప్రాణ త్యాగాలు చేసినా..ఒక్కరే చేసినట్లు ప్రచారం**

**దేవందర్ గౌడ్ విజయ తెలంగాణ పుస్తకావిష్కరణలో సింఎం రేవంత్**



హైదరాబాద్,ఫిబ్రవరి 14ప్రజావినికిడి: తెలంగాణ ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జలవిహార్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా సీఎం హాజరయ్యారు. 'తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు.దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. మిగతాది 2లో...

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

**డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం**



సంగారెడ్డి,ఫిబ్రవరి 14ప్రజావినికిడి: గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్‌ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ..మిగతాది 2లో...

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు**

**డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి**



సంగారెడ్డి,ఫిబ్రవరి 14ప్రజావినికిడి: తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. మిగతాది 2లో...

## 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

రైతులకు కేంద్రం శుభవార్త

19వ విడత కిసాన్ నిధుల విడుదల

24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ




2లో.

## టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారం ప్రకటించిన బ్రిటిష్



## బ్యాంకర్ల తీరు బాలేదు



**వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా**

**రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా**

**నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

హైదరాబాద్,,ఫిబ్రవరి 14ప్రజావినికిడి: తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. మిగతాది 2లో...

## ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**కులగనన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పడు ప్రచారం**

**జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు**

**రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగనన**

**గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్**



హైదరాబాద్,ఫిబ్రవరి 14ప్రజావినికిడి: ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్‌వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారమిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

**(మొదటి పేజి తరువాయి)**

ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.

భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు

ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

**(మొదటి పేజి తరువాయి)**

తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు… మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గేలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఆ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

**(మొదటి పేజి తరువాయి)**సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపూర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మ్ణ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే దంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్మ్ణ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బంధు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు. గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని… ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలో గెలుపొందిన గురుకుల విద్యార్థిని




**పర్వతగిరి/ఫిబ్రవరి 14ప్రజావినికిడి:** పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన యం. రుచిత, ఫస్ట్ ఎంపీసీ జాతీయ స్థాయి ఫెన్సింగ్ గేమ్ లో గెలుపొందారు. రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ పి. అపర్ణ తెలిపారు. బీహార్ లోని పాట్నాలో పాటలీపుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 10, 11 ,12 ,13 తారీకులలో జరిగిన పోటిల్లో గెలిచిన రుచితను పాఠశాల ప్రిన్సపాల్, ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ కమిటీ అభినందించారు.



# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**(మొదటి పేజి తరువాయి)**

ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన

వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

------------------

# బ్యాంకర్ల తీరు బాలేదు

**(మొదటి పేజి తరువాయి)**

వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమగ్ర తెలంగాణ ఉద్యమం చరిత్ర రావాలి

**(మొదటి పేజి తరువాయి)**

తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమం చేపట్టారు. దేవేందర్‌గౌడ్ పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమం సమయంలో ప్రజలంతా టీజీ అని వాహనాలు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని సీఎం వివరించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. టీఎస్‌ను టీజీగా మార్చాలని అనుకున్నప్పుడు దేవేందర్ గౌడే గుర్తొచ్చారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు.. గుండెల మీద రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉద్రూతలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని.. మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని గుర్తు రేవంత్ రెడ్డి చేశారు. కార్యక్రమంలో హిమాచల్ గవర్నర్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# 24వ తేదీన రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14ప్రజావినికిడి:** రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

**ముంబై,ఫిబ్రవరి 14ప్రజావినికిడి:**

టాటా గ్రూప్ సంస్థల చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది.బ్రిటన్, భారత్ మధ్య వ్యాపార సంబంధాల కోసం ఆయన చేసిన కృషిని గుర్తించాలని బ్రిటీష్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది.. ఆయనకు 'మోస్ట్ ఎక్సలెంట్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' అవార్డును ప్రదానం చేయనుంది. ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు చంద్రశేఖర్ పేర్కొన్నారు. టెక్నాలజీ, హాస్పిటాలిటీ, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ రంగాల్లో యూకేతో పటిష్టమైన, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించడం టాటా గ్రూప్‌నకు గర్వకారణం. జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి మా ఐకానిక్ బ్రిటీష్ బ్రాండ్లు మాకెంతో గర్వకారణమైనవి. యూకేలోని మా సంస్థల్లో 70, 000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నార'ని చంద్రశేఖరన్ ట్వీట్ చేశారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, వార్విక్ విశ్వవిద్యాలయం, స్వాన్సీ విశ్వవిద్యాలయంతో సహా బ్రిటన్‌లో ఉన్న గొప్ప సంస్థలతో తాము విద్యా భాగస్వామ్యాలను ఆస్వాదిస్తున్నామన్నారు. తనకు గౌరవనీయ అవార్డు ప్రకటించినందుకు బ్రిటీష్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. చంద్రశేఖరన్ అక్టోబర్2017, జనవరిలో టాటా గ్రూప్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక
శనివారం15 ఫిబ్రవరి 2025

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కుల సర్వే ప్రజెంటేషన్ లో పాల్గొన్నకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన ఆర్థిక విద్య ఉపాధి అలాగే కుల గణనా సర్వే లో భాగంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు మరియు రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్లు లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు పరామర్శ

### రూ.10 వేలు సహాయం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



ప్రజా వినికిడి,కుత్బుల్లాపూర్ పెద్దపల్లి జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకుడు,జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటి సభ్యుడు బందెల రాజశేఖర్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తదితరులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండంలోని ఆయన స్వగ్రామం చిన్న రాతుపల్లికి వెళ్ళి రాజశేఖర్ ను పరామర్శించారు. ప్రమాదానికి గురైన రాజశేఖర్ కుడి కాలుకు బలమైన గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి కుడి కాలును 70 శాతం తొలగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 సంవత్సరాలకు పైగా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికల్లో పూర్తికాలం రిపోర్టర్ గా పని చేసిన బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు.అత్యంత పేదరికంలో ఉన్న రాజశేఖర్ ప్రస్తుతం పని చేయలేని స్థితిలో ఉన్నాడని,ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమయ్య కోరారు.ఈ సందర్భంగా పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు,కరీంనగర్ జిల్లా నాయకులు కలిసి ఇచ్చిన పదివేల రూపాయలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు అందజేశారు.

## ఘనంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు...

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ( జాతర) బ్రహ్మోత్సవాలకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం.ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా,ప్రతాప్ మాట్లాడుతూ,శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్,ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మల్లం పేటలో అతీష్ బాబు (సోను)ఆధ్వర్యంలో పుల్వామా దాడి లో అమరులైన వీర జవాన్లకి అశ్రునివాళి




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్)2019 ఫిబ్రవరి 14 పుల్వామా దాడిలో 40 మంది భారతీయ వీర జవాన్లు ఉగ్రవాదుల ఆత్మహౌతి బాంబర్ దాడిలో వీర మరణం పొందారు.పుల్వామా దాడిని ఖండిస్తూ శుక్రవారం మల్లంపేటలో మేడ్చలము అతీష్ బాబు సోను ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక జ్ఞాపకార్థం క్యాండిల్ ర్యాలీ జరిగింది.బీజేవైఎం జిల్లా కార్యదర్శి అతీష్ బాబు మాట్లాడుతూ ఉగ్రవాదులు దొంగ చాటు దెబ్బగా మన జవానుల కాన్వాయ్ పై బాంబు దాడి చేసిన తీరుని ఖండిస్తూ భవిష్యత్తులో భారత దేశంలో తీవ్రవాదం లేకుండా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొని అమరవీరులైన వీర జవానులకు సంతాపం తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల ప్రాణాలు నిలుస్తున్నాయి..

### ఎమ్మెల్యే కె.పి.వివేకానంద. రూ.2.50 లక్షల విలువగల ఎల్.ఓ.సి.చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్ నాగలక్ష్మి మరియు మాస్టర్ ఎండి ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ.సి.చెక్కులను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి మరియు కె.జగన్ తో కలిసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సి.ఎం.ఆర్.ఎఫ్.సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించి ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్,వేణు యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చేగూరు గ్రామంలో గల సాయిబాబా దేవాలయంలో 16వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న:వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండలంలో చేగూరు గ్రామంలో గల సాయిబాబా దేవాలయంలో 16వ వార్షికోత్సవ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, దేపల్లి కుమారస్వామి గౌడ్, నాయకులు మంకాల శ్రీశైలం,ఆవులమంద శివశంకర్, బుయ్యని వీరేందర్ గౌడ్, గుండాల వేణుగోపాల్, పెబ్బే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకులు మోహన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు.. : కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): 132 డివిజన్ కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ నాయకులు మోహన్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి మరియు శ్రీనాథ్ పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర సీఎం పదవికే

## ఎసరు పెట్టే సత్తా ఉన్న కులగనన.

### పీపుల్‌ప్రొటెక్షన్ పార్టీ.




ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఎలాంటి త్యాగానికైనా సిద్ధమయ్యే కులగణనను చేపట్టాను అని అంటున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులయిన రేవంత్ రెడ్డి గారు. అంటే కులగణన అనేది ఓ తేనె తీగల తూట్టే మరియు కందిరీగల తుట్టే అనే విషయము మన రేవంత్ రెడ్డి గారికి ముందే తెలుసని దీనిని బట్టి అర్థమవుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో కులగణనలతో మొదలైన మాటలతూటాలు, కొత్త పుంతలు తొక్కుతూ, భయకంపిత పరిస్థితులకు కారణమవుతున్నది.

ప్రతిరోజు ఏ నాయకుడు, ఏ రాజకీయ నాయకులు, ఏ రాజకీయ అధికార, ప్రతిపక్ష నాయకులు కులాలపై ఏ మాటలతూటాలు పేలుస్తారో అనే టెన్షన్ వాతావరణం ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో నెలకొని ఉన్నది. ప్రతిరోజు కులాల మధ్య కొత్త ట్విస్టులమీద ట్విస్టులు అణు బాంబుల కన్నా తీవ్రమైన శక్తితో పేలుతూనే ఉన్నాయి.

సాక్షాత్తు తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రివర్యులైన రేవంత్ రెడ్డి గారు,????1 ? భారత గౌరవ ప్రధాని మోదీ 6నే టార్గెట్ చేస్తూ, మన ప్రధాని మోదీ గారు "లీగల్లీ కన్వర్టెడ్ బీసీ" అని చెప్పడం జరిగింది. 2001 సంవత్సరంలో మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన కులాఓన్ని "బీసీ" లో కలపటం వలన, కన్వర్టెడ్ బీసి గా మారడం జరిగిందని ఒక కార్యక్రమంలో, చెప్పటం జరిగింది.

ఈ విషయంలో బిజెపి శ్రేణులు రగిలిపోవటమే కాక, "రాహుల్ గాంధీ" కులం ఏంటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నవి. ఇలా కులగణన, కులాల మధ్య చిచ్చు రేపుతూ దినదినము ట్విస్టుల మీద ట్విస్టులకు కారణమవుతున్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో రావణకాష్టంగా మారునేమో అనే అనుమానం కలుగుతున్నది. ఈ కులగణన చిలికి చిలికి గాలి వానగా మారి, కులాల మధ్య రేగిన కుంపటి తెలంగాణ రాష్ట్రాన్ని భస్మం చేయుననే పరిస్థితులు గోచరిస్తున్నవి. మనదేశంలో కులాల కుంపట్లు ఇప్పటివి కావు, బ్రిటిష్ వారు, వారి రాజ్యాధికారం కోసం మనదేశంలో కులాల కుంపట్లు రాజేయడం జరిగింది. వారు రాజేసిన కులాల కుంపటి అప్పటినుంచి ఇప్పటికీ రగులుతూనే ఉంది.కావున కులగణనను ఎంతో నైపుణ్యంతో, చాకచక్యంగా, సంయమనాన్ని పాటిస్తూ,వివేకాన్ని, విచక్షణను ఆసరా చేసుకుని కులగణన చేస్తేనే ఈ కులగణన విజయవంతమగును. లేనిచో ప్రజల మధ్య అనైక్యత, అభద్రతాభావాలుచేరి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం అల్లకల్లోలం కాగలదు. ఆ తరువాత ఈ కులగణన తెలంగాణ సీఎం సీటుకే కాక, ప్రజల మనోభావాలకు కూడా ఎసరు పెట్టే సత్తాగలదని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు సదానంద రెడ్డి ఈ ప్రభుత్వానికి సూచనచేస్తు, హెచ్చరిస్తున్నాడు.

## మహమ్మాయి దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### :అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): మంగళంపల్లి మహమ్మాయి దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని :అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి అన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో మంగళపల్లి మహమ్మాయి దేవి నీ దర్శించుకోవడం జరిగినది. అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల కుటుంబ సమేతంగా పాల్గొనిమంగళంపల్లి మహమ్మాయి దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్ చారి రాష్ట్ర యూత్ అధ్యక్షులు కౌలే అభిషేక్.. అందరూ కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారి దీవెనలు అందుకోవడం జరిగింది . ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరడం జరిగినది.అలాగే అన్నప్రసాదాలు కూడా తీసుకోవడం జరిగినది.




# ఇది లవర్స్ డే కాదు..

# బ్లాక్ డే..

## రంగారెడ్డి అర్బన్ బిజెపి సెక్రెటరీ పద్మా రెడ్డి..

### భారత దేశ సరిహద్దు జవాన్ కు పద్మ రెడ్డి శాలువాతో సన్మానం..





ప్రజావినికిడి,(నాగోల్):
వీర జవాన్లకు క్యాండిల్ ల తో శ్రద్ధాంజలి ఘటిస్తూ,పద్మా రెడ్డి మాట్లాడుతూ,
మిత్రులారా!శుక్రవారం రోజు న ఫిబ్రవరి 14! కొందరికి ఇది లవర్స్ డే,కానీ దేశభక్తులందరికీ బ్లాక్ డే!ఎందుకంటే ఇదే రోజు,2019లో,మన దేశాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు ఘోరమైన దినం.పుల్వామా దాడి జరిగి,మన సైనిక సోదరులు అమరులయ్యారు. దేశం కోసం చస్తానని చెప్పే తపనే నిజమైన ప్రేమ!గులాబీలు ఇచ్చుకోవడం కాదు, రక్తాన్ని ధారపోసి జెండా ఎగరించడం నిజమైన ప్రేమ! ఫిబ్రవరి 14 రోజు,మనం ప్రేమ గురించి మాట్లాడాలి%ొ% కానీ దేశాన్ని ప్రేమించే ప్రేమ గురించి! కూడా మన భవిష్యత్తును కాపాడే సైనికుల గురించి! మనకు రక్షణగా నిలిచిన భారత ఆర్మీ గురించి! అందుకే ఈ రోజు బ్లాక్ డే.పాకిస్తాన్ మాయమాటలు చెప్పినా,మనం మర్చిపోం!
మన జవాన్ల త్యాగం వృధా కాదు! ప్రతీ భారతీయుడి గుండెలో కదుపు మంటగా ఉంటేనే,శత్రువులకు గుణపాఠం చెప్పగలం! కాబట్టి,నా అన్నదమ్ములారా.. ఫిబ్రవరి 14ను ప్రేమ పండుగగా కాదు.. దేశభక్తి ప్రమాణంగా జరుపుకుందాం!నిజమైన వీరుల ప్రేమకు న్యాయం చేద్దాం!..జై జవాన్..

## గచ్చిబౌలి ఏడీఈ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడులు....

# 50 వెలు లంచం తీసుకుంటూ

## ఏసీబీ కి పట్టు బడ్డ గచ్చిబౌలి ఎ డి ఈ సతీష్..

ప్రజావినికిడి,(గచ్చిబౌలి):
ట్రాన్స్ఫార్మర్ ఇచ్చేందుకు 75 వేల రూపాయలు డిమాండ్ చేసిన గచ్చిబౌలి ఎ డి ఈ సతీష్..ముందు అడ్వాన్స్ గా 25 వేల రూపాయలు తీసుకున్న ఎడిఈశు క్రవారం రోజు మిగతా 50 వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టు %ూణజు% సతీష్ రెడ్డి.... ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు 75000 లంచం అడిగిన ట్రాన్స్కో ఏడీఈ సతీష్ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం ముందుగా 25 వేలు చెల్లించిన వినియోగదారుడు. అదనంగా 50,000 కావాలంటూ పట్టుపడ్డ ఏడి.



## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వివాహ వార్షికోత్సవ సంబరాలు..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు వారి సతీమణి కమల సుధీర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యక్రమంలో సిబ్బంది కేక్ కట్ చేయడం జరిగింది.



## చిలుకూరు రంగరాజ్ కు సంఘీభావం తెలిపిన....

# షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్య...!




ప్రజావినికిడి,(షాద్ నగర్): శ్రీ బాలాజీ దేవాలయం చిలుకూరు పూజారి బ్రహ్మశ్రీ రంగరాజన్ పై జరిగిన దాడికి నేడు షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్య చిలుకూరు బయలుదేరిన సంఘీభావం తెలిపారు బ్రాహ్మణ సమైక్య పరిషత్ షాద్ నగర్ నియోజకవర్గ%శీ% అధ్యక్షులు గౌరవ రాజుల వెంకటేశ్వరరావు సమక్షంలో షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు సుజీవన్ కోచగంటి భాను శర్మ వేణుగోపాలకృష్ణ పూర్ణచంద్రరావు మణిపంతులు రాజగోపాల్దివ్య సాయి గారు.భరత్ . సునీల్ కుమార్ సుదర్శన్ రావు మరియు బ్రాహ్మణసమాఖ్య మహిళ అధ్యక్షురాలు శ్రీమతి సంయుక్త శ్రీమతి లక్ష్మి పద్మావతి శ్రీమతి కమలమ్మ శ్రీమతి మాధవి శ్రీమతి వీణ మాత శ్రీ జానకమ్మ .శ్రీ రంగరాజన్ గారిని కలిసి వారిపై దాడికి పాల్పడిన వారిపై కఠినంగా శిక్ష పడాలి అని బ్రాహ్మణ సర్వ సభ్య సంఘాలు కూడా అండగా ఉంటుంది అని తెలిపినారు అనంతరం రంగరాజన్ నాపై అభిమానంతో సంఘీభావం తెలిపిన షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చైతన్యపురి స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో , పిటా కేసులో

# ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధింపు









ప్రజావినికిడి,(చైతన్యపురి):
చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ సంరక్షణలో ఉంటున్న ఒక మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని, మాయమాటలతో లొంగదీసుకుని, పలు%దీదీదీ%ర్లు లైంగిక దాడికి పాల్పడడమే కాక ఆ బాలికను వ్యభిచార కూపంలోకి దింపిన సంఘటన %జతీ.చీూ% 678/2019 కేసులో నిందితులు %ూ%1) యార్లగడ్డ చంటి %ూ/శీ% లేట్ జార్జ్, వయస్సు:25 సంవత్సరాలు, వృత్తి: అమెజాన్ లో డ్రైవర్, కులం: %ూజ% మాదిగ, %=/శీ%. హరిపురి కాలనీ, ఎన్టీఆర్ నగర్, %==% జిల్లా, %చీ/శీ% రాజమండ్రి, %ూూ-ూ%2) యార్లగడ్డ పుష్ప, %ఔ/శీ% చంటి, వయస్సు: 20 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, %=/శీ% హరిపురి కాలనీ, %ూ%6) కేతావత్ కృష్ణవేణి, %ఔ/శీ% లేట్ జైపాల్, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: %ూ% లంబాడా, వృత్తి: జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి (%ఎ×ఎ% పరీక్ష యూనిట్)లో ప్రైవేట్ అటెండర్, %=/శీ% పోలీస్ స్టేషన్ సమీపం, జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లా,%ూ%8) గోదా రాధ ఏ మల్లేశ్వరి %ఔ/శీ% వెంకట్రమణ గౌడ్, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: గౌడ్, %=/శీ%. పవర్ హౌస్ దగ్గర, పద్మావతి కాలనీ,మహబూబ్ నగర్ జిల్లా వాసులను దోషులుగా నిర్ధారించడం జరిగింది. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/ూ 376(2)(1)(అ), 366(ూ), 370(ూ), 120(ఎ) ూజ, ఢ ూవష. 5(1) తీ/ష% 6 ఆఫ్ పోక్సో చట్టం %ఢ% పిటా చట్టం %ూవష 5(1)(ఖ) (స) (అ%) అలాగే చైతన్యపురి స్టేషన్ %ూజ చీూ% 786/2020, అత్యాచారం పోక్సో చట్టం ప్రకారం ఎల్.బి.నగర్లోని రంగారెడ్డి జిల్లా గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి ఈ రోజు అనగా 14/02/2025 తేదీన నిందితులని దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులు %ూ%1 కు జీవిత ఖైదు శిక్ష మరియు రూ.1,30,000/- జరిమానా, %ూ%2కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష %ఢ% జరిమానా రూ. 30,000/- విధించడం జరిగింది మరియు లి%ూ6 ఢ ూ%8 లు ఒక్కొక్కరికీ 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా రూ.1,25,000 విధించబడింది. బాధిత బాలికకు రూ.15,00,000/- ఈ నిందితుల మూలంగా లైంగిక వేధింపులకు గురైన మరో బాధితురాలికి రూ.5,00,000/- పరిహారం అందించబడింది. ఈ కేసులో న్యాయమూర్తి శ్రీమతి ఎంకె.పద్మావతి తీర్పు వెల్లడించగా,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీమతి సునీత ఎం.రఘు వాదనలు వినిపించారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవనం నిర్మాణ పనులను పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని అక్కడున్న కాంట్రాక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా డాక్టర్లతో మరియు సిబ్బందితో సంప్రదించి రాబోవు నాలుగైదు నెలలలో ఈ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్,లింగారెడ్డి గూడ అశోక్,రమేష్ గౌడ్, సురేష్ గౌడ్,మల్లేష్ యాదవ్,శ్రీధర్ గౌడ్, ఫకీర్ భాష,లక్ష్మీకాంత్ రెడ్డి, మంగలి మల్లేష్, షాబాద్ శంకరయ్య, రాయికల్ శ్రీనివాస్, ముబారక్,మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, శేఖర్,కిట్టు, తదితరులు పాల్గొన్నారు.



## జలమండలి అధికారులతోనాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సమీక్ష సమావేశం..

ప్రజావినికిడి,(నాగోల్):
శుక్రవారం రోజు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి కార్యాలయం ప్రశాంత్ నగర్ లో జలమండలి అధికారులతో ముందస్తుగా రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో త్రాగునీటి సమస్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్
ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో వాటర్ ప్రెషర్ తక్కువగా వస్తున్నాయి,కావున రాబోయేది వేసవికాలం దానిని దృష్టిలో ఉంచుకొని వాటర్ ప్రెషర్ తక్కువ కాకుండా చూడాలి అలాగే ప్రతి కాలనీ లో వాటర్ వచ్చే విధంగా చూడాలని అన్నారు.భూగర్భ డ్రైనేజీ లైన్స్ వేసే దానిలో నాణ్యత నిర్మాణాలు పాటించాలి అని అన్నారు.అలాగే డ్రైనేజీ పనులు చేసిన కాలనీలో ప్యాచ్ వర్క్ లు తొందరగా పూర్తి చేయాలి.కాలనీ



వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని జలమండలి అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి జి ఎం మాధవి, జలమండలి మేనేజర్ అర్చన,ప్రేమ్ నగర్, ధనంజయ్ కాలనీ వాసులు మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సుచిత్ర లో ముకుంద జ్యువెలరీ

## ఆరవ బ్రాంచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే...

**ముకుంద జ్వాలరీ వైభవవంతమైన డిజైన్లు,నాణ్యమైన బంగారు వెండి ఆభరణాలకు పేరుగాంచిన సంస్థ..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంటా సిద్ధిరాములు,నరేందర్ రెడ్డి,సమ్మయ్య నేత, కాలే నాగేష్,ఎల్లా గౌడ్, బాల మల్లేష్,కాలే గణేష్, పులి మహేష్, కె.జి.విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# 500 క్వింటాళ్లకు పైగా కుళ్లిన చికెన్ సీజ్

**కోళ్ల దుఖాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు..**





హైదరాబాద్,ఫిబ్రవరి 14ప్రజావినికిడి:బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కొరడా ఝులిపించారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విసృత్త తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నానగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడింది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గురయ్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కనుక్కోన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడించారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేశారు. వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కేసు నమోదు చేశారు. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. అధికంగా కోళ్ల నుంచి వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు ఉన్నా కూడా బర్డ్ ఫ్లూ వస్తుంది. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశాలున్నాయి. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడం వల్ల ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో చికెన్ తినకపోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## కొందుర్గు నూతన ఎస్సై రవీందర్ నాయక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొందుర్గు బిజెపి నాయకులు..



ప్రజావినికిడి,(కొందుర్గు): కొందుర్గు మండలానికి నూతనంగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ను కొందుర్గు మండల బిజెపి నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, సున్నాల అంజయ్య, బోయ అశోక్, కారుకొండ సుధాకర్, గడ్డమీది రవి, ఎర్ర రవి, సందీప్,నరసింహారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆర్ అండ్ బి రోడ్ల రిపేర్లు మరియు హ్యామ్ రోడ్ల ఎంపికపై ఎస్.ఈ.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



ప్రజావినికిడి,(హైదరాబాద్

గత వర్షాకాలంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేసేందుకు.. పార్ట్ హెూల్ ఫీలింగ్ మెకానైజ్డ్ మిషనరీ వాడి వేగంగా గుంతలు పూడ్చేలా పనులు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి.లి హ్యామ్ రోడ్ల ఎంపికలో ప్రభుత్వం ఎంపిక చేసిన కన్సల్టెన్సీ తో పాటు జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని రోడ్లను ఎంపిక చేయండి. తీవ్రంగా దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్న రహదాలను మాత్రమే హ్యామ్ లో ఎంపిక చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రహదారులకు ప్రాధాన్యం ఇవ్వండి . గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో రహదారులకు రిపేర్లు జరగకపోవడం వల్ల ఇప్పుడు అనేక రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# రెండేళ్లుగా ఫామ్‌హౌస్ నిత్యం కోడి పందేలు

**కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



హైదరాబాద్,ఫిబ్రవరి 14ప్రజావినికిడి::గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో నిత్యం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు సంవత్సరాల్లో ఈ పందాల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా నిర్వహించిన కోడిపందాల సమాచారం తెలుసుకొని పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకతో అక్కడి నుంచి పలువురు జూదరులు పారి పోయారు. పారిపోయిన వారిలో పోచంపల్లి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు జ్ఞానదేవ్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. జ్ఞానదేవ్ రెడ్డితో పాటు మరి కొంతమంది ప్రముఖులు పారిపోయారు. సుమారు రూ.40 లక్షల నగదును వారు పారిపోతూ ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. జ్ఞానదేవరెడ్డితో పాటు మిగతా వారి కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా, కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. కోడి పందాలు జరిగిన ఫాంహౌస్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో తెలిపారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు గుర్తించారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు నమోదు చేశారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదైంది. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసును పోలీసులు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి.

# డిసిసిబి, పాక్స్ పదవీకాలం పొడిగింపు

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

హైదరాబాద్/ఫిబ్రవరి 14ప్రజావినికిడి: తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) పాలకవర్గం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల (పాక్స్) పాలకవర్గాల పదవీకాలన్ని 6 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు డిసిసిబి చైర్మన్లు సత్తయ్య, రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, వేంకటేశ్వర రావు టీజీ క్యాబ్ ఎండీ గోపి ఐఏఎస్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, తెలిపారు.

# జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?

**ఫిబ్రవరి 14ప్రజావినికిడి:**

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది. అదే క్రమంలో మన



రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతనమవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్డూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్మందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

## 24న 'హరిహర వీరమల్లు' నుంచి 'కొల్లగొట్టిందిరో' సాంగ్ రిలీజ్




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి ప్రేమికుల రోజు సందర్భంగా బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా సెకండ్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించారు. 'కొల్లగొట్టిందిరో' అంటూ సాగే... రొమాంటిక్ సాంగ్ ను ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు హీరోహీరోయిన్లు పవన్ కల్యాణ్, నిధి అగర్వాల్ లతో కూడిన రొమాంటిక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో నిధి అగర్వాల్ ను పవన్ పొగుడుతున్నట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. పవన్ వాలంటైన్స్ డే ట్రీట్ ఇచ్చారంటూ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా, హరిహర వీరమల్లు చిత్రం పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న విషయం తెలిసిందే. క్రిష్ జాగర్లమూడి ఈ చిత్ర సగభాగానికి పైగా దర్శకత్వం వహించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆయన తప్పుకోవడంతో మిగిలిన భాగానికి నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ స్వరకర్త కీరవాణి బాణీలు అందిస్తున్న ఈ చిత్రాన్ని మార్చి 28న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

# ఇది తండ్రి కొడుకుల ప్రేమికుల రోజు

**- నేచురల్ స్టార్ నాని**

### రామం రాఘవం ట్రైలర్ రిలీజ్, ఫిబ్రవరి 21న థియేటర్స్ లో రామం రాఘవం




స్లేట్ పెన్సిల్ స్టోరీస్ పతాకంపై ప్రభాకర్ అరిపాక సమర్పణలో పృథ్వీ పోలవరపు నిర్మాతగా సముద్రఖని ప్రధానపాత్రలో నటించిన ద్విభాషా చిత్రం 'రామం రాఘవం'. హీరో నాని మాట్లాడుతూ%-% " రామం రాఘవం" ట్రైలర్‌ను నా చేతులమీదుగా విడుదల చేయటం ఆనందంగా ఉంది. ముఖ్యంగా ధన్‌రాజ్ నాకు కెరీర్ మొదట్నుండి పరిచయం. అప్పుడే అతని టాలెంట్ రేంజ్ ఏంటో నాకు తెలుసు. అందుకే 'రామం రాఘవం' సినిమాని ధన్‌రాజ్ దర్శకత్వం వహించాడంటే నాకు పెద్దగా ఆశ్చర్యం అనిపించలేదు. ధన్‌రాజ్ కామెడి సినిమా తీస్తాడేమో అనుకున్న నన్ను ట్రైలర్ చూపించి ఎమోషనల్ డ్రైవ్‌లోకి తీసుకెళ్లాడు. సముద్రఖని అన్న వర్క్ అంటే వ్యక్తిగతంగా నాకు ఎంతో ఇష్టం. ఆయన నేను ఫ్యామిలీలా ఉంటాము. నిర్మాత పృథ్వీ పోలవరపు మంచి కంటెంట్ ఉన్న సినిమాని నిర్మించటం మంచి విషయం. 'శశి' సినిమాలో " ఒకే ఒక లోకం నువ్వు..... " పాట నాకు ఎంతో ఇష్టం. ఆ సినిమాకి సంగీతాన్నిచ్చిన అరుణ్ చిలివేరు 'రామం రాఘవం' సినిమాకు చక్కని సంగీతాన్ని ఇచ్చారని ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతుంది. టీమందరికి ఆల్ ది బెస్ట్ చెప్తూ 21వ తారీకు కోసం ఎదురు చూస్తున్నా " అన్నారు.

సముద్రఖని మాట్లాడుతూ" నా సొంత తమ్ముడులాంటి నాని 'రామం రాఘవం' ట్రైలర్‌లాంచ్ చేయటం సంతోషంగా ఉంది. ధన్ రాజు దర్శకత్వంలో ఫిబ్రవరి 21న వస్తున్న మా సినిమాని థియేటర్‌లో చూసి నన్ను మా టీమ్‌ని ఆశీర్వదించండి" అన్నారు.

ధన్‌రాజ్ మాట్లాడుతూ" ఈ రోజు నానిగారు దర్శకునిగా నా మొదటి సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేయటం హ్యాప్పీగా ఉంది. అడగ్గనే మా ట్రైలర్‌ను లాంచ్ చేసిన నాని గారికి కృతజ్ఞతలు. ఫాదర్‌సన్ ఎమోషనల్ డ్రామాలో ఇప్పటివరకు ఎవరు ట్రై చేయని యూనిక్ కాన్సెప్ట్‌తో వస్తున్న మా సినిమాను చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా" అన్నారు.

నిర్మాత పృథ్వీ పోలవరపు మాట్లాడుతూ" కంటెంట్ ఫుల్‌గా ఉన్న మా సినిమా ట్రైలర్‌ను నాని గారు విడుదల చేయటంతో మా సినిమా టీ మ్‌కి మరింత ఉత్సాహాన్నిచ్చింది" అన్నారు. ఈ కార్యక్రమంలో నటి ప్రమోదిని, సంగీత దర్శకుడు అరుణ్ చిలివేరు తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి కథ శివప్రసాద్ యానాల, డి.ఓ.పిదుర్గాప్రసాద్ కొల్లి, ఎడిటర్ మార్తాండ్. కె. వెంకటేశ్, ఆర్ట్ డొలూరి నారాయణ, పాటలు సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి పి.ఆర్.ఓ శ్రీధర్

## మళ్లీ మాలీవుడ్ లో కళావతి!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి మాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించి టాలీవుడ్ లో ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ టూ బాలీవుడ్ కి కూడా వెళ్లింది. ప్రస్తుతం అక్కడా సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. ఒకానొక దశలో తెలుగులో అవకాశాలకు దూరమవుతోంది అనుకుంటోన్న సమయంలో సిస్టర్ రోల్స్, గెస్ట్ రోల్స్ కి సైతం సై అని మళ్లీ హీరోయిన్ గా ఫాంలోకి వచ్చింది. అప్పటి నుంచి కీర్తి కెరీర్ మరింత బిజీగా మారింది. ఈ క్రమంలో అమ్మడు సొంత భాష మాలీవుడ్ కి మాత్రం దూరమైంది. టాలీవుడ్ లో సినిమాలు చేసినా పేర్లలల్ గా అప్పుడప్పుడు మాలీవుడ్ లోనూ సినిమాలు చేసింది కొంత కాలం. అయితే తర్వాత కాలంలో మాలీవుడ్ లో సినిమాలు తగ్గించింది. అమ్మడు అక్కడ సినిమాలు చేసి మూడేళ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా కళావతి అక్కడ కొత్త ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. ఈ విషయాన్ని నటుడు ఆంటోనీ థామస్ రివీల్ చేసాడు. ప్రస్తుతం ఆంటోని కొన్ని సినిమా షూటింగ్ ల్లో బిజీగా ఉన్నానని, ఈ సినిమాల తర్వాత కీర్తి తో ఓ సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఆ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానన్నాడు. ఇప్పటికే కీర్తి సురేష్ టివినో థామస్ సరసన %-%వాషీ%-% అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత మళ్లీ మరో సినిమా చేయలేదు. మళ్లీ ఇప్పుడు అదే హీరోతో సొంత భాషలో కంబ్యాక్ అవుతోంది. ప్రస్తుతం కీర్తి సురేష్ తమిళ్ లో ఓ చిత్రం, హిందీలో ఓ చిత్రంలో నటిస్తోంది. తెలుగులో అవకాశాలు వస్తున్నా? ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమ్మడు గ్లామర్ గేట్లు కూడా ఎత్తేసిన నేపథ్యంలో ఛాన్సులొస్తున్నాయి. కానీ కంగారు పడకుండా కమిట్ అవుతుంది. %-%అక్కా%-% అనే వెబ్ సిరీస్ లో బోల్డ్ బ్యూటీ రాధికా ఆప్టేతో పోటీ పడి నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## నన్ను తొక్కాలన్నా, పైకి లేపాలన్నా అది అభిమానుల చేతిలోనే ఉంది: మంచు మనోజ్



'జగన్నాథ్' అనే మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ కి హాజరైన సందర్భంగా హీరో మంచు మనోజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నాకు ఎన్ని కష్టాలు వచ్చినా, ఎంతమంది నాపై బురద చల్లాలని చూసినా, ఆ నాలుగు గోడల మధ్యకు రానీయకపోయినా మీ గుండెల్లో నుంచి మాత్రం నన్ను తీయలేరు. అభిమానులే నా దేవుళ్లు, నా కుటుంబం, నాకన్నీ. నన్ను తొక్కాలన్నా, పైకి లేపాలన్నా అది అభిమానుల చేతిలోనే ఉంది. నన్ను ఏం చేయాలన్నా అది ఫ్యాన్స్ వల్లే అవుతుంది. న్యాయం కోసం నిలబడ్డానంటే అది జరిగే వరకూ నేను ఎంత దూరమైనా వెళతాను" అని మనోజ్ అన్నారు. ఇక ఈ రోజుల్లో సినిమా తీయడం అనేది తేలికైన విషయం కాదన్నారు. రూ.కోటితో తీసినంత మాత్రాన చిన్న సినిమా కాదు, రూ. వేల కోట్లతో తీస్తే.. పెద్ద సినిమా అయిపోదన్నారు. సినిమా అంటే సినిమానే అని, బాగుందా? లేదా? అనేది ముఖ్యమన్నారు. సినిమా గొప్పది కాబట్టే తాను తల్లితో పోలుస్తుంటానని మనోజ్ చెప్పుకొచ్చారు.

## టాలీవుడ్ పై రణబీర్ ఫోకస్..



బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ కూడా ఈ మధ్య తెలుగు ప్రేక్షకులకు బాగానే దగ్గరవుతున్నాడు. 'బ్రహ్మాస్త్రం' సినిమా ద్వారా టాలీవుడ్ ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకున్నారు. అప్పట్లో చేసిన తెలుగు ప్రమోషన్స్‌లో చూపిన ఎఫర్ట్, మన హీరోలపై చూపించిన గౌరవం, ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. బాలీవుడ్ హీరో అయినా తెలుగు ప్రేక్షకులతో నేరుగా కనెక్ట్ కావడం రణబీర్ ప్రత్యేకత. ఇప్పుడు ఆ బాండింగ్ ను మరింత పెంచడానికి రణబీర్ కపూర్ మరో క్రేజీ ప్లాన్ వేశారట. టాలీవుడ్ జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యత పొందుతోన్న విషయం తెలిసిందే. రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగ లాంటి దర్శకుల సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టిస్తున్నాయి. బాలీవుడ్ సహా ఇతర భాషల స్టార్ హీరోలు టాలీవుడ్‌కు మక్కువ చూపడం పెరిగింది. ఇప్పటికే దుల్కర్, శివకార్తికేయన్, ధనుష్ లాంటి స్టార్ హీరోలు డైరెక్ట్ తెలుగు దర్శకులతో వర్క్ చేస్తుండడం విశేషం. ఈ ట్రెండ్‌లో ఇప్పుడు రణబీర్ కపూర్ కూడా తెలుగులో స్ట్రెట్ మూవీ చేయాలని ఆసక్తి చూపుతున్నట్లు ఫిల్మ్ నగర్‌లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, రణబీర్ కపూర్ తన తదుపరి సినిమా కోసం ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు టాక్. రణబీర్ కపూర్ ఇటీవల 'యానిమల్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను శభాష్ అనిపించుకున్నారు. ఆ సినిమాలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రణబీర్‌ను ఎవరూ ఊహించని విధంగా న్యూ అవతార్‌లో చూపించారు. ఈ సినిమా రూ.700 కోట్లకు పైగా వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ కాంబినేషన్ సక్సెస్ తర్వాత రణబీర్ తెలుగులో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేయాలనే ఆలోచనలో ఉన్నారట. ఈ సినిమా కోసం రణబీర్ కపూర్ ఓ టాప్ తెలుగు దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు సమాచారం.

## సలార్ 2 మరింత లేట్..!




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలైతే కమిట్ అవుతున్నాడు కానీ వాటికి సంబంధించిన షూటింగ్స్ మాత్రం లేట్ అవుతూ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు ఆ డేట్ కష్టమే అని తెలుస్తుంది. ఇక మరోపక్క హను రాఘవపూడితో ఫౌజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. రాజా సాబ్ చివరి దశకు చేరుకోగా ఫౌజీ సినిమాను కూడా శరవేగంగా షూట్ చేస్తున్నాడు ప్రభాస్.%ఇక నెక్స్ట్ ప్రభాస్ సందీప్ వంగ డైరెక్షన్ లో చేయబోతున్న స్పిరిట్ సినిమాను కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. దీనితో పాటు కల్కి 2 కూడా చేయాల్సి ఉంది. ఐతే స్పిరిట్ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ లో మొదలై నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ వరకు షూట్ జరుగుతుంది. మధ్యలో కల్కి 2 ని మొదలు పెట్టి దాన్ని పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఐతే ప్రభాస్ సినిమాల లిస్ట్ లో ఇంకా సలార్ 2 కూడా ఉంది. సలార్ 2 సినిమా ను ప్రశాంత్ నీల్ సలార్ 1 కన్నా భారీగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. తారక్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. ఐతే ఈ సినిమా ఎలా లేదన్నా కూడా రెండేళ్లు పట్టే ఛాన్స్ ఉంది. సో సలార్ 2 కన్నా ముందు ఎన్టీఆర్ సినిమా చేస్తాడు. ఐతే తారక్ సినిమా కూడా రెండు భాగాలు చేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 సినిమా 2028 లోనే సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613